## 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్'

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సోమవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' అనే నూతన పథకానికి పచ్చజెండా ఊపింది. స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్ కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ పథకానికి ఆమోదం తెలిపింది. 2025, 2026, 2027 వరుసగా మూడు క్యాలెండర్ సంవత్సరాలకు గానూ మొత్తం రూ.6,000 కోట్ల బడ్జెట్‌ను ఈ పథకానికి కేటాయిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఈ పథకం పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుందని, వినియోగం సులభంగా ఉంటుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీలు సులువుగా ఈ పథకం లబ్ధిని పొందేలా చూస్తామని తెలిపారు. ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' విశేషాలు ఇవే..**

వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ స్కీమ్ ద్వారా రీసెర్చ్ స్కాలర్‌లకు వనరులు మెరుగుపడనున్నాయి. దేశ విద్యారంగంలో పరిశోధన ఆధారిత సంస్కృతి పెంపొందుతుంది. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడనుంది. ఇప్పటికే ఉన్న 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వంటి కార్యక్రమాలకు ఊతం ఇవ్వనుంది.

వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం.. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్‌తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్‌లతో సమన్వయం చేస్తారు. దీంతో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 6,300 ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ప్రయోజనం చేకూరనుంది. దాదాపు 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతారని అంచనాగా ఉంది. వికసిత్ భారత్, జాతీయ విద్యా విధానం -2020, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ లక్ష్యాల సాధనలో ఉపయోగపడనుంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని విద్యార్థులు.. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఈ స్కీమ్ ద్వారా స్కాలర్ ప్రచురణలకు యాక్సెస్ లభిస్తుంది.

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు...

లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేయడంతో రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి.

## గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం: పవన్ కల్యాణ్

రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు. మరోవైపు పవన్ కల్యాణ్ ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర జలశక్తి మంత్రి, కేంద్ర రైల్వే మంత్రి, కేంద్ర పంచాయతీ శాఖ మంత్రితో భేటీ కానున్నారు. రేపు పార్లమెంట్ లో ప్రధాని మోదీతో సమావేశం కాబోతున్నారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనామా..

మహారాష్ట్ర కాబోయే ముఖ్యమంత్రి విషయంలో ఉత్కంఠ కొనసాగుతున్న వేళ శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే సీఎం పదవికి నేడు రాజీనామా చేశారు. అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలిసి రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు తన రాజీనామా లేఖను అందించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు షిండే కేర్ టేకర్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 288 స్థానాలకు గాను 235 సీట్లు సాధించి రికార్డు సృష్టించింది. అయితే, తదుపరి సీఎం ఎవరన్న దాని విషయంలో ఇంకా ఓ స్పష్టతకు రాలేకపోతోంది.

శివసేన మాత్రం షిండేనే ప్రభుత్వాన్ని నడిపిస్తారని చెబుతుండగా, దేవేంద్ర ఫడ్నవీస్‌కే ఆ చాన్స్ ఉందని బీజేపీ వర్గీయులు అంటున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 132 స్థానాలు గెలుచుకోగా, శివసేన, ఎన్సీపీ వరుసగా 57, 41 స్థానాల్లో విజయం సాధించాయి.

## భారత రాజ్యాంగమే మహోత్సరమైన రాజ్యాంగం మంత్రి సవిత



సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మార్గదర్శకాలతో అందరికీ సమన్యాయం అందాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అలాంటి రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భముగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో మతాలు, కులాలు, జాతులు మధ్య తేడా లేకుండా మనం ముందుకు సాగుతున్నామంటే దానికి కారణం మన భారతదేశ రాజ్యాంగమేని అటువంటి మహత్తరమైన రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తు ప్రతి ఒక్కరు చేసుకోవాలని దేశానికి ప్రామాణికం రాజ్యాంగమే అన్నారు మనకు రాజ్యాంగాన్ని అందజేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు .

## ఢిల్లీ పర్యటనలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..



కాసేపట్లో కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌తో పవన్ భేటీ..
పలువురు కేంద్రమంత్రులను కలవనున్న పవన్‌కల్యాణ్..
మధ్యాహ్నం ఒంటి గంటకు కేంద్రజలశక్తి మంత్రితో భేటీ..
మ.3:15కి నిర్మలా సీతారామన్‌తో భేటీకానున్న పవన్..
సా.4:30 గంటలకు రైల్వేశాఖమంత్రి అశ్వినివైష్ణవ్‌తో..
సా.5:15కి లలన్ సింగ్‌తో పవన్‌కల్యాణ్ సమావేశం..
రేపు పార్లమెంట్‌లో ప్రధాని మోడీతో భేటీకానున్న పవన్..

## వర్మకు నిరాశ... ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

### అరెస్ట్ భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిన వర్మ
### వర్మ కోసం గాలిస్తున్న ఒంగోలు పోలీసులు
### ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను రేపటికి వాయిదా వేసిన హైకోర్టు

పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో సినీ నిర్మాత రామ్ గోపాల్ వర్మ అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి, అనుచిత వ్యాఖ్యలు చేసిన వర్మపై విశాఖ, గుంటూరు, ఒంగోలు జిల్లాల్లో పోలీసు కేసులు నమోదయ్యాయి. విచారణకు హాజరు కావాలంటూ ఒంగోలు పోలీసులు వర్మకు రెండు సార్లు నోటీసులు జారీ చేశారు. అయితే, వర్మ పోలీసు విచారణకు హాజరు కాలేదు. ఆయన కోసం ఒంగోలు పోలీసులు తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో గాలిస్తున్నారు.

మరోవైపు, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో వర్మ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను ఈరోజు హైకోర్టు విచారించింది. తదుపరి విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది. దీంతో, బెయిల్ వస్తే స్వేచ్ఛగా బయటకు రావచ్చని భావిస్తున్న వర్మకు నిరాశ ఎదురయింది. ముందస్తు బెయిల్ పై హైకోర్టు తీర్పు వెలువడేంత వరకు వర్మ అజ్ఞాతంలోనే ఉండే అవకాశం ఉంది.

వర్మ అజ్ఞాతంలో ఉన్నప్పటికీ ఆయన ట్విట్టర్ హ్యాండిల్ మాత్రం యాక్టివ్ గా ఉంది. 23న కోయంబత్తూరులో షూటింగ్ లో పాల్గొన్నట్టు నటులతో దిగిన ఫొటోలను వర్మ షేర్ చేశారు




## రైతు సేవా కేంద్రాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం లో పునాదిపాడు, కోలవెన్ను రైతు సేవా కేంద్రాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు విషయంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం పూర్తయిందని వెల్లడించారు. వర్షాలు, తుపాను వచ్చే పరిస్థితి కనపడటం వల్ల రైతులు ఆవేదన చెందుతున్న సందర్భంలో మిల్లుల వద్దకు హడావిడిగా తరలించే ప్రయత్నంలో గోతాలు కానివ్వండి, లారీ ట్రాన్స్ పోర్ట్ కానివ్వండి... ఈ సమస్యలు అధిగమించడానికి అధికారులకు కొన్ని సూచనలు ఇచ్చినట్టు తెలిపారు.

కచ్చితంగా రైతుకు ప్రాధాన్యమిచ్చి వారి కోరిన విధంగా వారికి అందుబాటులో దగ్గరలో ఉన్న మిల్లులకు తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించామని నాదెండ్ల చెప్పారు. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎక్కడైతే ధాన్యం కొనుగోలు చేస్తున్నామో వారికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా 24 నుంచి 48 గంటల్లోపే కల్లాల దగ్గర ఉన్న ధాన్యం మిల్లుల వద్దకు తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని వివరించారు.

"ధాన్యం కొనుగోలు అవ్వగానే 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేసి కొన్ని సంస్కరణలను తీసుకొచ్చాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మన రాష్ట్రంలో అనేకమంది కౌలు రైతులు కాబట్టి వారికి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, కౌలు రైతుల విషయంలో పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా చేసిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని, ప్రతి రైతుని ఆదుకునే విధంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది" అన్నారు.

అనంతరం కంకిపాడు మండలం దావులూరు గ్రామంలోని బాలాజీ రైస్ మిల్ మంత్రి సందర్శించారు. అక్కడ రైతు సమస్యలను విన్న మంత్రి.... రైస్మిల్ యజమానులు రైతులకు సహకరించాలన్నారు.

## పేపర్ బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన వాజ్యం కొట్టివేత

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 26. . పల్లె వెలుగు న్యూస్ ):భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునః ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసినట్లు జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ డాక్టర్ కె.ఎ. పాల్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని అన్నారు. పిటిషన్ ను తిరస్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసిందని, ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపిందన్నారు. పిటిషనర్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని, ఎన్నికల్లో ఈవీఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.



## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి ఎస్సై నగీన

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని పోగొట్టుకోకూడదని వారి ఆశయాలను నెరవేర్చే బాధ్యత విద్యార్థుల పైన ఉందని పట్టణ ఎస్ఐ నవీన అన్నారు మంగళవారం పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శివరామయ్య అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ నగిన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ మీ మొబైల్ ద్వారా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ చూస్తూ చాలా మంది

విద్యార్థులు (యువత) చెడు అలవాట్లకు బానిస అవుతున్నారు. లోన్ యాప్ ద్వారా వచ్చే మెసేజ్ లను మీరు గుడ్డిగా నమ్మవద్దు,సైబర్ నేరగాళ్ల చేతుల్లో నష్టపోకుండా




సూచనలు సలహాలు ఇచ్చారు.భారత రాజ్యాంగం గురించి, అధ్యాపకులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.గంగన్న, డా.సుదారాణి,డా.రాజు, ఆ విజయలక్ష్మి,నాగమస్తాన్,డా.జయచంద్రుడు,డా.సుబ్బయ్య,

ఉసెనయ్య, వెంకటేష్, మరియు పోలీసు సిబ్బంది నాగశేకర్, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న పది మంది అరెస్టు



### రూ. 1.28 లక్షల స్వాధీనం
### -5 ద్విచక్ర వాహనాలు, 9 సెల్ ఫోన్లు సీజ్

మంత్రాలయం, పల్లె వెలుగు న్యూస్ జూదం ఆడుతున్న పది మందిని అరెస్టు చేసి రూ. 1.28 లక్షలను స్వాధీనం చేసుకుని, 5 ద్విచక్ర వాహనాలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రామాంజులు, ఎస్సై పరమేష్ నాయక్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్ లో నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రాలయం మండల పరిధిలోని బూదూరు గ్రామ సమీపంలోని పంపౌస్ దగ్గర ఆదోని కి చెందిన తిమ్మయ్య, ఎమ్మిగనూరు మండలం, ఆదోని కి చెందిన పింజరి హుసేన్, కురువ వీరేష్, వెంకటాపురం కు చెందిన బోయ రామకృష్ణ, కర్నాటక రాష్ట్రం, రాయచూరు జిల్లా, మదర్కల్ గ్రామానికి చెందిన పూజారి మల్లేష్, ఎమ్మిగనూరు కు చెందిన ఆనంద్, ఆదోని మండలం, బసాపురం గ్రామానికి చెందిన మాల గంగన్న, కర్నాటక రాష్ట్రం, రాయచూరు కు చెందిన బసన్న గౌడు జూదం ఆడుతుండగా పోలీసు సిబ్బంది తో దాడులు చేసి పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

## మంత్రి కి ధన్యవాదములు తెలిపిన నంద్యాల న్యాయవాదులు




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 26. . పల్లె వెలుగు న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖద్వారమైన కర్నూలుకు హైకోర్టు బెంచి గురించి ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి మరియు నంద్యాల శాసనసభ్యులు శ్రీ ఎన్.ఎం.డి ఫరూక్ కి ధన్యవాదాలు తెలిపిన నంద్యాల తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగ హక్కుల ప్రకారం నడుచుకోవాలని రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ న్యాయవాదుల పోరాట విజ్ఞప్తుల మేరకు హైకోర్టు బెంచి ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో నంద్యాల న్యాయవాదులు న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని శాలువాతో సన్మానించి స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు, ఖలీల్, శీలం రాజేశ్వర్ రెడ్డి, భూమా వెంకట్ రెడ్డి, డి ప్రతాపరెడ్డి, పుసులూరు ప్రసాద్ రెడ్డి, యాగంటి పల్లె మధు యాదవ్, ఫ్రీల్యాండ్స్ జర్నలిస్టు మరియు అడ్వకేట్ బాలస్వామి, సాయిబాబా నగర్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు అడ్వకేట్ సాయిరాం, అడ్వకేట్ బాపనపల్లి నరేందర్ రెడ్డి , రామచంద్రుడు ,డి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు హైకోర్టు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన న్యాయవాదులు

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సన్మానించిన న్యాయవాదులు

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ అసెంబ్లీలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొని రావాలని తీర్మానం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ..ఆళ్లగడ్డ పట్టణ ప్రముఖ న్యాయవాదులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకలిశారు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే భూమా నివాసంలో న్యాయవాదులు కలిసి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారురాయలసీమ ముఖద్వారమైన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానంచేసింది. ప్రాంతాలకు అతీతంగా శాసనసభ్యులు కర్నూలులో బెంచ్ ఏర్పాటును హర్షధ్వానాలతో ఆమోదం తెలిపారు. దీంతో తీర్మానం ఏకగ్రీవం ఆమోదం పొందిందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. అసెంబ్లీ తీర్మానం కాపీని త్వరలో హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని సీఎం చంద్రబాబువెల్లడించారుఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తనను కలిసిన న్యాయవాదులతో మాట్లాడుతూ ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకుని రావాలని కచ్చితంగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు సీనియర్ న్యాయవాదులు శివరామిరెడ్డి బోరెడ్డి లక్ష్మి రెడ్డి, మురళి బాబు సుబ్బారెడ్డి శివప్రసాద్ రమణయ్య నరసింహారెడ్డి మల్లికార్జున్ రెడ్డి కాజా మురళి గౌడ్ రమాదేవి ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు



# రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం



### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్.
### సమాజంలో ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి
### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా.

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్** .రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ పేర్కొన్నారు.

మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్,

జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా,ఎమ్మెల్సీ మధుసూదన్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తదితరులు రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

ఎంతోమంది మహానుభావులు దశాబ్దాల తరబడి చేసిన త్యాగాల ఫలితంగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాయని, ఆ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను బాధ్యతాయుతంగా వినియోగించుకునేలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు..ఈ రాజ్యాంగం ద్వారా దేశాన్ని అన్ని విధాలా పురోగతి వైపు ఏ విధంగా తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారన్నారు.. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గుర్తు చేసుకుంటూ,రాజ్యాంగ స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు..

### సమాజంలోని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

సమాజంలో ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు...1949, నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని దత్తత చేసుకోవడం జరిగిందని, 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు..నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఇదే రోజున జాతీయ చట్ట దినోత్సవం కూడా జరుపుకుంటారన్నారు.. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యంగంలో పౌరుల మౌలిక హక్కులు, విధులు, బాధ్యతలు, స్వేచ్ఛ,సమానత్వం, ఆర్థిక,సామాజిక న్యాయం వంటి అంశాలను స్పష్టంగా పొందుపరచి ఒక గ్రంథంగా మనకు అందించారని కలెక్టర్ పేర్కొన్నారు.. కులానికి, మతానికి ఒక గ్రంథం ఉండొచ్చు కానీ దేశంలోని అన్ని కులాలు,మతాలు, ప్రాంతాలు.. దేశం మొత్తం అందరినీ ఏక తాటి మీద నడిపిస్తున్న రాజ్యాంగం.. అందరికీ ఒకే ఒక గ్రంథం అని కలెక్టర్ తెలిపారు .... ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని రచించిన డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ను, మన దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన



మహనీయులందరినీ స్మరించుకుంటూ ఈకార్యక్రమాన్నినిర్వహించుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా నిర్దేశించిన విలువలను పాటిస్తూ, వారి ఆశయాలను సాధించేలా ముందుకు వెళ్ళాలని కలెక్టర్ పిలుపునిచ్చారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాజ్యంగంలో పొందుపరిచిన అంశాలను ఆచరిస్తూ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించేలా కృషి చేయాలని కోరారు..అనంతరం కలెక్టర్ అధికారులచే రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి కంట్రోల్ రూం వరకు ర్యాలీ నిర్వహణ

జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి కంట్రోల్ రూం వరకు ర్యాలీ నిర్వహించారు..ర్యాలీ లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటై సుమారు 2 సంవత్సరాల 11 నెలల పాటు అన్ని అంశాలను పరిశీలించి సమాజానికి, మన దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు.. భారత రాజ్యాంగం అతిపెద్ద రాజ్యాంగం అని, ప్రపంచంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిఉందని, అందుకే ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు..ర్యాలీలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది,యువత పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో పంట కోత ప్రయోగం

### -ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యం



కొత్తపల్లి మండలంలోని పాలెం చెరువు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మహేష్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ఆంజనేయ గారు హాజరై ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన వరి పంటలో పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది.5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పంటను కోసి నూర్పిడి చేసి తూకం 20.14 %ఎస్త్ర% వచ్చినది, అనగా సుమారుగా 45 బస్తాలు ఒక ఎకరంనకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.రసాయన ఎరువులు పురుగు మందులు లేని వ్యవసాయం చేయడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గడం తోపాటు ఆరోగ్యంగా ఉండవచ్చు అని తెలిపారు మరియు అదే పొలంలో అంతర పంటగా గట్ల వెంబడి కంది,బంతిపూలు లాంటి పంటల ద్వారా అదన ఆదాయం పొందవచ్చని తెలిపారు అలాగే మండలంలో ప్రస్తుతం రెండవ పంట వేసిన ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఇన్సూరెన్స్ కొరకు సమీప మీ సేవలో కాని %జూజ% సెంటర్లో కాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దీనిద్వారా అకాల నష్టాలు జరిగినప్పుడు రైతులు ఇన్సూరెన్స్ పొందవచ్చు అని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో రాబోవు రెండు మూడు రోజుల్లో తుఫాను హెచ్చరికలు ఉన్నందున రైతులు కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదని చెప్పడం జరిగింది. అలాగే ప్రస్తుతం వరి గింజలు తడిచినట్లయితే మొలకెత్తకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై ఉండే విధంగా పిచికారి చేసుకోవాలని చెప్పడం జరిగింది.పొలంలో నిలిచిన నీటిని కాలువల ద్వారా బయటకు పంపివేయాలని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎస్ జాహిద్, ప్రకృతి సేద్య సిబ్బంది నాగరాజు రాజు, తలారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది



# జిల్లాలో వేసవిలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకూడదు



### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్** రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రబీ (2024-25) పంటలకు నీటి విడుదలకు సంబంధించిన నీటి పారుదల సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు బాగా పడ్డాయని, అందువల్ల తాగు నీటి సమస్యలు వచ్చే అవకాశం ఉండకూడదన్నారు..త్రాగునీటి సమస్యలను అత్యధిక ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, సిపిడబ్ల్యూఎస్ పథకం కింద ఫిల్టర్ బెడ్స్, ఓ అండ్ ఎమ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని మంత్రి అధికారులను ఆరా తీశారు.. కొన్ని చోట్ల ఫిల్టర్ బెడ్స్, ఓ అండ్ ఎమ్ సమస్యలు గుర్తించడం జరిగిందని, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని అధికారులు మంత్రి కి వివరించారు.. రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనల వివరాలను తనకు అందించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు...గురు రాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి చోరీ కేసులపై మంత్రి అధికారులను ఆరా తీశారు..2.6 కోట్ల రూపాయల విలువ చేసే ఆయిల్, కాపర్ చోరీ జరిగిందని, మోటార్లు రన్నింగ్ కండిషన్ లోకి తీసుకొని వచ్చేందుకు తగిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఇరిగేషన్ అధికారులు వివరించారు..

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామాన్ని సందర్శించి, తాగునీటి సమస్యలను గుర్తించి అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని డీపీఓ, జడ్పీ సీఈవో ను ఆదేశించారు.. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు కూడా ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.. నీటి పథకాలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే జడ్పీ, మండల పరిషత్ నిధుల నుండి మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.. పెద్ద సమస్యలు ఉంటే ఇప్పుడే నిధుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వేసవి కాలం లో ఎక్కడా త్రాగునీటి సమస్య ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు.. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు..

ఎస్ఎస్ ట్యాంక్ లు, చెరువులు నింపి తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. ప్రతి ఇంటికి నీరందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారుల మీద ఉందని కలెక్టర్ పేర్కొన్నారు...

హంద్రీ నీవా నీటితో 68 చెరువులను నింపే అంశానికి సంబంధించి మార్చి లోపు అన్ని చెరువులను నింపాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు..

పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లా వెనుకబడిన జిల్లా అని, ఇక్కడ ఎక్కువగా సన్న, చిన్న కారు రైతులు ఉన్నారన్నారు.. పాణ్యం నియోజకవర్గంలో హంద్రీ నీవా పక్కనే ఉన్నప్పటికీ త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేబినెట్ మీటింగ్ లో హంద్రీ నీవా వెడల్పుకు ఆమోదం తెలపడం జరిగిందని, తద్వారా 40 టిఎంసి లకు అదనంగా మరో 23 టిఎంసిలు పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల ఈ నీటి నుండి 10 టిఎంసిల నీటిని అదనంగా కేటాయించాలని తీర్మానం చేయాలని కోరారు. కర్నూలు జిల్లాకు సాగు, త్రాగు నీరు అవసరాలకు, ఓర్వకల్లులో నిర్మించే మెగా ఇండస్ట్రియల్ హబ్, జిల్లాలోని చెరువుల నింపుకోవడం కోసం ఈ నీరు ఎంతగానో అవసరం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే విధంగా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డును కూడా కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలని తీర్మానం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాబోయే వేసవిలో ఆదోని పట్టణానికి త్రాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని, ఆ మొత్తాలను పాత బిల్లులకు అడ్జస్ట్ చేసుకుంటూ ఉన్నారని,అలా జరగకుండా చూడాలని,తాగునీటికి సమస్యలు లేకుండా నిధులు వినియోగించేలా చూడాలని అధికారులను కోరారు..ఆదోని కి సంబంధించి ఎల్ ఎల్ సి ద్వారా తాగు, సాగు నీటి సరఫరా గురించి అధికారులను వివరాలను కోరగా సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమాధానమిస్తూ ...ఖరీఫ్ లో రెండు వేల ఎకరాలకు నీటిని విడుదల చేశామని, రబీలో 3,600 ఎకరాలకు నీటిని విడుదల చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఎల్ఎల్సీ నుండి ఆదోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు..

ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ... ఎల్ సి నుండి ఏప్రిల్ 15 వరకు పంటలకు నీరు అందించాలని, దేవనకొండ మండలంలో చెరువులకు మరమ్మత్తులు చేయించాలని కోరారు.. ఆలూరు చెరువునుఎస్ ఎస్ ట్యాంకు గా మార్చి నీరు నింపాలని, గజ్జే హళ్లి, బాపురం, చింతకుంట చెరువుల స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచేందుకు



చర్యలు తీసుకోవాలని కోరారు... ఏబీసీ కెనాల్ కు తూము ఏర్పాటు చేయాలని, ఆస్పరి మండలంలో అన్ని గ్రామాలలో నీటి సమస్య ఉందని, పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు..

**సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు**

**మావేశంలో ఆమోదించిన తీర్మానాల వివరాలను కలెక్టర్ వివరించారు..**

1)కేసీ కెనాల్ నీటి విడుదల కు సంబంధించి, ఎక్కువ విస్తీర్ణం నంద్యాల జిల్లా లో ఉన్నందున నంద్యాల నీటి పారుదల సలహా మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తీర్మానించినట్లు కలెక్టర్ తెలిపారు..

2) తుంగభద్ర దిగువ కాలువ క్రింద కర్నూలు జిల్లాలో రబీ పంటలకు గాను డిసెంబర్ 10వ తేదీ నుండి మార్చి ఆఖరు వరకు 45 వేల ఎకరాలకు నీటిని అందించాలని తీర్మానించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు..

3) హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ప్రతిపాదిత విస్తరణ పనులు జరిగే అవకాశం ఉన్నందున, అదనంగా లభించబోయే నీటిలో కర్నూలు జిల్లాకు 10 టి.ఎం.సి ల నీటిని కేటాయించాలని తీర్మానించడం జరిగిందన్నారు..

4) గాజులదిన్నె ప్రాజెక్టు కింద నవంబర్ 30 వ తేదీ నుండి 15 వేల ఎకరాలకు రబీ పంటలకు నీటిని విడుదల చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు.

5) వచ్చే మార్చి ఆఖరు నాటికి 68 చెరువులను నింపే కార్యక్రమం పూర్తి కావాలని తీర్మానించడం జరిగిందన్నారు..

5) కృష్ణా నది మేనేజ్మెంట్ బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగిందని కలెక్టర్ వివరించారు..సమా వేశంలో ఎమ్మెల్సీ మధుసూదన్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రా రెడ్డి, హంద్రీ నీవా ఎస్ ఈ రామ గోపాల్, కే సీ కాలువ ఈ ఈ ప్రతాప్, తుంగభద్ర దిగువ కాలువ ఈ ఈ శైలేశ్వర్, ఆర్ డి ఎస్ ఈ ఈ భాస్కర్ రెడ్డి, చిన్న నీటి పారుదల ఈ ఈ శ్రీనివాసులు, 68 చెరువుల డి ఈ రామకృష్ణ, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ లేకుండా.. భూ సేకరణ పనులు పూర్తిచేయాలి..! జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 26పల్లె వెలుగు న్యూస్** జాతీయ రహదారుల అభివృద్ధి పనుల్లో భాగంగా జిల్లాలో చేపడుతున్న భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాల క్లియరెన్స్ ప్రక్రియలను ఎలాంటి పెండింగ్ లేకుండా.. నిర్ణీత సమయం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు.

జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులకు సంబంధించి భూ సేకరణ తదితర అంశాలపై.. మంగళవారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసీ అదితి సింగ్, ఎన్ హెచ్ఏఐ అధికారులతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత తహశీలర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా.. బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి 1094 హెక్టార్ల భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబందిత అంశాలను అధిగమించామన్నారు. ప్రభుత్వ నిర్ణీత సమయంలోగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులు, భూసేకరణ పనులకు సంబందించి ఇప్పటికే రిలీజ్ చేసిన అవార్డు వివరాల గురించి సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ కార్యక్రమంలో.. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఎన్ హెచ్ఏఐ ఎస్డీసి వెంకటపతి, పీడి అశోక్ కుమార్, డిప్యూటీ మేనేజర్లు వేణుగోపాల్, సుదర్శన్ కుమార్, ఆర్%ఉ%బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మహోన్నతం.. భారత రాజ్యాంగం

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** .భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు మూలస్తంభమని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నగరపాలక కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా మనకు ఎన్నో హక్కులు సంక్రమించాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారు చేయడంలో చేసిన కృషిని అభినందనీయమన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ పీఠికపై కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యాధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# అత్యున్నత రాజ్యాంగం స్ఫూర్తితో అందరికీ సమన్యాయం అందించాలి.





## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** ప్రపంచంలోనే అత్యున్నత భారత రాజ్యాంగం మార్గదర్శకాలతో అందరికీ సమన్యాయం అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఉద్యోగులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మంగళవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ ఎన్.మౌర్య పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి అందరితో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు అధికారులు అందరూ బాధ్యతగా పేద ప్రజలకు తమ సేవలు అందించాలని అన్నారు. మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి అందరికీ సమన్యాయం జరిగేలా రాజ్యాంగం రూపొందించారని అన్నారు. ఆయన చిరస్మరణీయుడు అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, ఈ రోజున 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడి, అమలు చేసేందుకు మొదలు పెట్టారని, కానీ ఇది 1950 జనవరి 26 న పూర్తిగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా అధికారికంగా మారిందని అన్నారు. రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతి పదం ఎంతో మహోన్నతమైన భావజాలాన్ని కలిగి ఉన్నదని, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, అనిల్ కుమార్, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, ఆర్.ఓ.లు సేతుమాధవ్, రవి, డి.సి.పి. మాహాపాత్ర, సెక్రటరీ రాధిక, మేనేజర్ హాసీమ్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన కలలను నిజం చేయడానికి ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 26. .పల్లె వెలుగు న్యూస్** మన కలలను నిజం చేయడానికి ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యం. ప్రతి వ్యక్తి గొప్ప లక్ష్యాలను సాధించాలనే ఆశతో జీవిస్తుంటాడు. ఇవి పెద్ద స్థాయి వ్యాపారాలు ప్రారంభించడం కావొచ్చు, సొంత ఇల్లు కొనుగోలు చేయడం కావొచ్చు, లేదా పిల్లలకు మెరుగైన విద్య అందించడం కావొచ్చు. అయితే, ఇవన్నీ సఫలీకృతం చేయడం కోసం సక్రమమైన ఆర్థిక వ్యూహాలు అవసరం. ఈ దృక్కోణంతో శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల " ట్రాన్స్ఫార్మర్ డ్రీమ్స్ ఇంటో ఫైనాన్షియల్ రియాలిటీ అనే పేరుతో ఒక ఇన్‌సైట్‌ఫుల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ని నిర్వహించింది, ముఖ్య వక్తగా గౌరవనీయులైన జ్ఞాన సాయినాథ్ సొలే ప్రోపెరిటర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 150 మంది అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముఖ్య వక్తగా స్పష్టమైన లక్ష్యాల గురించి మాట్లాడాడు. ఆర్థిక ప్రణాళికలో ముందుగా ఆదాయాన్ని, ఖర్చులను, పొదుపులను విశ్లేషించడం ముఖ్యం అని చెప్పారు . దీన్ని క్రమంగా నిర్వహించడం ద్వారా మీ కలలకు దగ్గరవుతారు. మిస్టర్ జ్ఞాన సాయి నాథ్ ఆర్థిక ప్రణాళిక మరియు సంపద నిర్వహణ గురించి మాట్లాడాడు తరువాత ఆయన పొదుపు మార్గాలు గురించి నిరీక్షణ మరియు పట్టుదల.

తన ప్రసంగంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం ప్రతి వ్యక్తి జీవితంలో ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "ఆర్థిక నిర్వహణ అనేది కేవలం ఒక అవసరం కాదుబీ ఇది కలలను సాధించగల వాస్తవాలుగా మార్చే జీవిత నైపుణ్యం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఆర్థిక స్వాతంత్ర్యం మరియు భద్రతను సాధించడానికి సాధనాలతో అధ్యాపకులను శక్తివంతం చేయడంలో ఈ ఒక ముఖ్యమైన దశగా గుర్తించబడింది.

# రాజ్యాంగ స్ఫూర్తిని... ప్రతి ఒక్క పౌరుడు కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### ఘనంగా 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కడప చీఫ్ బ్యూరో నవంబర్ 26పల్లె వెలుగు న్యూస్ :** రాజ్యాంగ స్ఫూర్తిని... రాజ్యాంగ భావనను ప్రతి ఒక్క పౌరుడు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కోరారు.మంగళవారం కలెక్టరేట్లోని సభా భవన్ హాలులో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షత వహించగా ఆయనతోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు.ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సభాభవన్ లో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...జిల్లా ప్రజలందరికీ 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.2015 ముందు ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన జాతీయ న్యాయ దినోత్సవం గా జరుపుకునే వారిమని అయితే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 2015 నుండి సామాజిక న్యాయం, సాధికారతను గుర్తుచేసుకుంటూ నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రం పిలుపునిచ్చిందన్నారు. బ్రిటిష్ పాలనలో ఆనాటి ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగ రచన సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో కర్త కర్మ క్రియ తానై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించారని అన్నారు. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు దేశంలో ఎన్నో వైవిధ్యతలు వచ్చినప్పటికీ సుస్థిర రాజ్యాన్ని కొనసాగించడంలో మన దేశ రాజ్యాంగం ప్రముఖ పాత్ర పోషించింది అన్నారు. దాదాపు 60.పైగా ఇతర దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అందులోని మంచి చట్టాలను సేకరించి మన దేశ ప్రజలకు అనుగుణంగా అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా రూపొందించుకోవడం జరిగిందన్నారు.అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి.. రచించిన మనదేశ రాజ్యాంగం ప్రపంచలోనే అత్యుత్తమైన రాజ్యాంగంగానిలిచిందన్నారు.కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజల భాష,బావలు మారుతాయని,ఇలాంటి విభిన్న మతాలు విభిన్న ప్రాంతాలకు నెలవైన మనదేశానికి రాజ్యాంగ సభ సభ్యులు స్థిరత్వంతో కూడిన రాజ్యాంగాన్ని రచించడం గొప్ప అంశమని అన్నారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా ఎదిగిందని రాబోవు కాలంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నదని తెలిపారు. ఇంతటి అభివృద్ధి మనం రచించుకున్న రాజ్యాంగ సిద్ధాంతాల ద్వారానే నెరవేరిందని ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణ మన వంతు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్... ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని దీన్ని రూపొందించడానికి మొత్తం రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టిందన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించుకున్న రాజ్యాంగం 1950 నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ హక్కులు ప్రసాదించిందని, అందరూ సమానంగా జీవించే హక్కు ఇచ్చిందని అన్నారు. భారత రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌబ్రాహ్తృత్వాలను ప్రతి ఒక్కరూకొనసాగించాలన్నారు.అందుకు అనుగుణంగా రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడు కాపాడి దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.అనంతరం భారత రాజ్యాంగ ప్రవేశిక లోని న్యాయ చట్టాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.సభా భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్, ఇతర అధికారులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు,కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, వ్యవసాయ శాఖ జీడి నాగేశ్వరరావు, డి ఆర్ డి ఎ పి.డి ఆనంద్ నాయక్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి రాజ్యలక్ష్మి,కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కలెక్టరేట్లోని అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాతబస్తీలో ట్రాఫిక్ నియంత్రణకు కసరత్తు



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** నగరంలోని పాతబస్తీలో ట్రాఫిక్ నియంత్రణకు కసరత్తు చేస్తున్నామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం ట్రాఫిక్ పోలీసులు, నగరపాలక అధికారులతో కలిసి కమిషనర్ పాతబస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాతబస్తీలో ఇరుకైన రహదారులు, అధిక జనసంచారం, రహదారులపై వాహనాల పార్కింగ్ వంటి సమస్యల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. పెద్ద మార్కెట్ వద్ద విభాగిని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం కొండా రెడ్డి బురుజు వెనుక భాగంలో ఉన్న పార్కును కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి ఎస్ఈ రాజశేఖర్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, డిఈఈ గంగాధర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# విఏఏ అకాల మరణానికి నివాళు లర్పించిన డిఏఓ మురళి కృష్ణ...



**వెలుగోడు నవంబర్ 26పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ మండల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పల్లె హరినాథ్ రెడ్డి అకాల మరణానికి చింతిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళి కృష్ణ, ఏవో పవన్ కుమార్ వెలుగోడు మండల ఏఈవోలు, రైతు సేవా కేంద్రం ఇన్చార్జిలు నివాళులు అర్పించారు.

# 15 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన – డోన్ ఎంఎల్ఎ కోట్ల.

### బండ లాగుడు పోటీలను ప్రారంభించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండలం లోని శంకరా పురం గ్రామంలో శ్రీ శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాలలో భాగంగా,డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం బండలాగు పోటీలను ప్రారంభించారు.ఎంఎల్ఎ మాట్లాడుతూ బండలాగుపోటీలు నిర్వహించుట తనకు చాలా ఆసక్తి అని, తమ కుటుంబం రైతు కుటుంబం అని అన్నారు. అనంతరం బేతంచెర్ల మండలం నకు సంభందించి శంకరాపురం లో 55 లక్షల రూపాయలుతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో బేతంచెర్ల మండల టిడిపికన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,టిడిపి సీనియర్ నాయకులు పోలూరు రాఘవ రెడ్డి, కాకర్ల తిరుమలేష్ చౌదరి, టిడిపి నాయకులు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధికారి ఫజుల్ రహమాన్ మండల అధికారులు, టిడిపి కార్యకర్తలుఅధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ ట్రోఫీ సాధించిన నంద్యాల క్రీడాకారులు

### -12 స్వర్ణ,12 రజత,15 కాంస్య పతకాలు

### -విజేతలను అభినందించిన డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 26. .పల్లె వెలుగు న్యూస్** గత ఆదివారం ప్రొద్దుటూరు లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ జీత్ కునే డో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల క్రీడాకారులు 12 స్వర్ణ,12 రజత,15 కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షులు,రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ,నవీన్, జయచంద్ర లను అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి 350 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్న రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల కరాటే మాస్టర్ల ఉన్నత శిక్షణ వలన నంద్యాల క్రీడాకారులు ఏకంగా మొత్తం 39 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. కరాటే క్రీడ విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపుతుందని, ఏకాగ్రత ,క్రమశిక్షణ,విజయకాంక్ష పెంచుతుందని,గెలుపు ఓటములను సానుకూల దృక్పథంతో స్వీకరించే తత్వం అలవడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు కరాటే మాస్టర్ బాలకృష్ణ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కార్మిక, రైతాంగాన్ని విస్మరిస్తే ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం

### -కార్మిక, రైతు సంఘాలు




**కర్నూలు బ్యూరో. నవంబర్ 26. .పల్లె వెలుగు న్యూస్** :కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికలను ,రైతాంగాన్ని విస్మరిస్తుందని అందుకు గాను కార్మికులకు లేబర్ కోడ్ చట్టాలను చేసి కార్మిక హక్కులను కాలరాసే విధంగా అవలంబిస్తుందని అలాగే రైతులకు నల్ల చట్టాలను తెచ్చి కార్మికులు, రైతాంగన్ని నట్టేట ముంచుతుందని ఇలాంటి ప్రభుత్వం పై ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని టీయుసీఐ జిల్లా నాయకులుతిరుపాలు సిఐటియు

జాతీయ కార్యదర్శి గఫూర్ ఏఐటియుసి రాష్ట్ర నాయకులు రామాంజనేయులు హెచ్చరించారు. అనంతరం నగరంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా చేపట్టడం అయినది సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా వామపక్ష ప్రజాసంఘాలు కార్మిక సంఘాల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కామ్రేడు వేల్పుల అల్లప్ప కామ్రేడు రమేషు కామ్రేడ్ సోమన్న టి యు సి ఐ నాయకులు రమేష్, అంజి ప్రవీణు సత్యము శివ పుల్లన్న పిడియస్ యూ రాజేష్ మరియు ఇతర వామపక్ష రైతు సంఘాల నాయకులు పాల్గొనడం అయినది ధర్నా అనంతరము జాయింట్ కలెక్టర్ కి వామపక్ష ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రము ఇవ్వడం అయినది.

## ఆర్ఎంపీ, పీఎంపీ లు ఐకమత్యంగా ఉంటేనే గుర్తింపు సాధించగలం

### -శిక్షణ ను తిరిగి పునరుద్ధరణ చేయాలి




**గుంటూరు ప్రతినిధి. నవంబర్ 26. .పల్లె వెలుగు న్యూస్** :ఫెడరేషన్ ఆఫ్ కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్స్ ఆంధ్రప్రదేశ్ (ఆర్ఎంపీ,పీఎంపీ అసోసియేషన్స్) రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశం మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు రొక్కం నాగేశ్వర రెడ్డి అధ్యక్షతన గుంటూరు బ్రాడీపేట సీపీఎం పార్టీ ఆఫీసు ఆవరణలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిలుగా పీఎంపీ జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వీబీటీ రాజు,రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ఆరోగ్య సమాజంలో కీలకమైన ఆర్ఎంపీ, పీఎంపీ లు ఐకమత్యంగా పోరాడితేనే గుర్తింపు సాధించగలమని వారు అన్నారు.

ప్రస్తుతం ప్రజలను ఇబ్బంది పెడుతున్న క్యాన్సర్ పై క్షేత్ర స్థాయిలో, మండలాల స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే అధునాతన వైద్య విధానాలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ఎన్ రాజు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు నిలిచిపోయిన శిక్షణ ను తిరిగి పునరుద్ధరణ చేసి ఆర్ఎంపీ పీఎంపీ లను గుర్తించేందుకు ఇచ్చిన హామీని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎమ్ శేషసాయి స్వాగతం పలికారు.ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు, కోశాధికారి కే కృష్ణమూర్తి, పర్ల దస్తగిరి,ఎస్కే ఖాజా వలి,జి కృష్ణమూర్తి, తోరాటి ప్రభాకరరావు, ఎమ్ జయరామ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ది ఆర్ఎంపీ పీఎంపీ కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహాయ సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులు సత్తార్,ఎస్కే బాబు, జి శివరామకృష్ణ,టి నరసింహ రావు, బర్కతుల్లా,చంద్రశేఖర్, ప్రసూన,సాంబశివరావు, శ్రీనివాసరావు, హబిబుల్లా,రమేష్, మాధవ్,నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## విక్టరీ నంద్యాల ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల జిల్లా బ్యూరో:-నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక ప్రథమనంది దేవస్థానం ఆవరణంలో సోమవారం సాయంకాలం ఏర్పాటుచేసిన విక్టరీ నంద్యాల ఫెస్టివల్ ఎగ్జిబిషన్ నిర్వాహకుడు శ్రీనివాస్ చౌదరి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని నూతన హంగులతో , మరి ఎన్నో వెరైటీ లతో ఏర్పాటుచేసిన విక్టరీ నంద్యాల ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ, చామకాలువ దగ్గర ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని చిన్నపిల్లలు పెద్దలు అందరూ ఆహ్లాదకరంగా ఆడుకునే వస్తువులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో మిట్నాల రవి చౌదరి , చూరి , గఫార్ , నవీన్ , భాస్కర్ , ఖజా తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 26. పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం, జన్ జాతీయ గౌరవ్ వర్ష్ , ఎన్ సిసి దినోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా నంద్యాల డి.ఎస్.పి

పి. శ్రీనివాస రెడ్డి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి , కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, నోడల్ ఆఫీసర్ ఎం. ఇంతియాజ్ అహ్మద్ ,ఎన్ సి సి మేడం లలితా సరస్వతి, లక్ష్మీ దుర్గ , ఎన్ సి సి కమల్ శ్రావణ కుమారి మరియు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమం ప్రార్థన గీతం తో కార్యక్రమము మొదలుపెట్టారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మనం ఈరోజు ఇక్కడ భారత రాజ్యాంగ దినోత్సవం, జన్ జాతీయ గౌరవ్ వర్ష్ , ఎన్ సి సి డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము, కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్యఅతిథి గా విచ్చేసిన నంద్యాల డి.ఎస్.పి శ్రీనివాస రెడ్డి కి నా ప్రత్యేక ధన్యవాదాలు. మనం జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమాన్ని భగవాన్ బీర్స ముండా అనే వ్యక్తి జ్ఞాపకార్థం ప్రకారం జరుపుకుంటామనీ అలాగే కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, మన కళాశాలలో నవంబర్ 15 నుంచి 26 వరకు వివిధ రకాల పోటీ కార్యక్రమాలు నిర్వహించారని జన్ జాతీయ గౌరవ్ వర్ష్ లో భాగంగా జరుపుకున్నాము, అందులో వ్యక్తిత్వ వికాసం పోటీలు, చిత్ర లేఖనం, క్విజ్ పోటీలు, డిబేట్ కార్యక్రమాలు, మొక్కలు నాటడం, గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడ పిల్లలకు విద్య గురించి తెలియజేయడం వారిలో అవగాహన తీసుకురావడానికి ప్రయత్నించామనీ, అలాగే బిర్సా ముండా అనే వ్యక్తి గిరిజనుల హక్కుల కోసం ఎంతగానో పోరాడారు, గిరిజనులు ఎక్కువగా మూఢనమ్మకాలను నమ్మడం చేసేవారు, వాటి పైన అవగాహన కలిగేలా చేసి వారికి విద్య ప్రాముఖ్యత వంటివి తెలియజేశారు. అలాగే ఈరోజు భారత రాజ్యాంగ దినోత్సవం కూడా అని తెలియజేస్తూ, భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదీన పూర్తి చేశారు, 1950 జనవరి 26న అమలులోకి తీసుకువచ్చారు. మనకు స్వాతంత్రం 1947లో వచ్చినప్పటికీ మనకు సరైన హక్కులు లేకపోవడం బ్రిటిష్ వారు పెట్టిన నియమాలను పాటించడం జరిగింది, అందుకోసం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అనేక మంది మేధావులతో కలిసి ఒక ముసాయిదా కమిటీగా ఏర్పడి భారత రాజ్యాంగాన్ని రాయడం మొదలుపెట్టారు 1969 నవంబర్ 26 కి పూర్తి చేశారు, అలాగే" ఒక స్వామీజీ జపాన్ దేశానికి వెళ్ళినప్పుడు అక్కడ శాఖాహారం ఏమి దొరకలేదు, అంతా మాంసాహారమే ఉండడంతో మూడు రోజులపాటు ఏమి తినకుండా నీళ్లు మాత్రమే తాగుతూ ఉన్నారు, తిరిగే రైలులో ప్రయాణించేటప్పుడు ఆయన ఛీ ఇదెక్కడి పాడు దేశం తినడానికి ఏమీ దొరకలేదు అని అన్నారు, అది ఒక చిన్న పిల్లవాడు చూసి ఆయనకి పండ్లు తీసుకుని వచ్చి ఇచ్చారు ఆకలి మీద ఉన్న ఆయన వాడిని తిన్నారు, తిని ఆ పిల్లవాడికి ధన్యవాదాలు చెప్పారు నేను మీ ధన్యవాదాలు కోసం మీకు ఇవి తీసుకొచ్చి ఇవ్వలేదు మీరు నా దేశాన్ని పాడు దేశం అన్నారు ,నా దేశం పాడు దేశం కాదని నిరూపించడానికి మీకు ఇవి తీసుకొచ్చాను, ఎందరో మా మీదికి అనుబాంబులు వేసిన మేము వాడికి భయపడకుండా కలిసికట్టుగా ఉన్నాం, ఇప్పుడు ప్రపంచంలోనే అగ్ర దేశంగా మారిన దేశం మా దేశం"అని ఆ పిల్లవాడు తెలియజేశాడు, దీన్ని బట్టి చూస్తే మనము వారి దేశం పట్ల వారికి ఎంత ప్రేమ ఉందో తెలుసుకోవచ్చు మనం కూడా అలాగే మన దేశాన్ని ఎప్పుడూ గౌరవించాలి, మన దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అందులో ఉన్న నియమాలను పాటించాలి అని తెలియజేశారు.అలాగే ఎన్ సిసి దినోత్సవం కూడా ఈరోజు మనం జరుపుకుంటున్నాము, ఎన్ సిసి అనేది దేశ నిర్మాణం కోసం, వ్యక్తి నిర్మాణం కోసంఅని ఎన్ సిసి అంటేనే ముందుగా గుర్తొచ్చేది క్రమశిక్షణ, ఎన్ సిసి లో పిల్లలు ఎంతో క్రమశిక్షణతో చురుకుగా అన్నింటిలో పాల్గొంటారు, అలాగే మన కళాశాలలో ఎన్ సి సి విద్యార్థులు, ఎన్నో కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్, ట్రీ ప్లాంటేషన్స్, దేవాలయాల దగ్గర క్రమశిక్షణతో కూడిన డ్యూటీ వంటి ఎన్నో కార్యక్రమాలు ఎంతో చురుకుగా క్రమశిక్షణతో నిర్వహిస్తున్నారు అని హర్షం వ్యక్తపరిచారు.రామకృష్ణ విద్యా సంస్థల స్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమం బిర్శ ముండా అనే వ్యక్తి జ్ఞాపకార్థం జరుపుకుంటున్నాము. ఆయన గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడ్డారు, వారికి హక్కులు కల్పించడానికి వారిని ముందుకు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. మన కళాశాలలో మేము కూడా ఆయన జ్ఞాపకార్థం మొక్కలు నాటడం, ఎన్సిసి విద్యార్థులతో కలిసి గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడ పిల్లలకు చదువు ప్రాముఖ్యత తెలియజేయడం వారిలో ఒక అవగాహన కలుగజేయడం వంటివి చేసాము. స్వాతంత్రం మనకి 1947లో వచ్చినప్పటికీ మనకి సరైన స్వేచ్ఛ అనేది రాలేదు, బ్రిటిష్ వాళ్ళ నియమాలను చుట్టాలనే మనం కూడా పాటించే వాళ్ళం, రాజ్యాంగం అనేది లేకపోతే మనకి చాలా అన్యాయాలు జరిగేవి, అలాగే మన హక్కులు మనకు తెలిసేవి కాదు, మన రాజ్యాంగం మన హక్కులను మనం ఎలా ఉండాలి అనేది తెలియజేస్తుంది, మన రాజ్యాంగం వల్లే మన స్త్రీలకు ఓటు హక్కు కూడా కల్పించడం జరిగింది.మన భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాల్లో కంటే అతి పెద్ద రాజ్యాంగం మరియు లిఖిత రాజ్యాంగం మన రాజ్యాంగాన్ని రాయడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , మన రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించడం జరిగింది. 1950 జనవరి 26న అమల్లోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన నంద్యాల పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మనం ఇలాగ కలిసి మెలిసి ఉండడానికి గల ముఖ్య కారణం మన భారత రాజ్యాంగం, పక్క దేశాలైన శ్రీలంక ,పాకిస్తాన్ దేశాలలో వారిలో వారే గొడవలు పడుతూ కొట్టుకుంటున్నారు, భారత దేశంలో అందరూ కలిసిమెలిసి మన రాజ్యాంగంలోని నియమాలను, చట్టాలను పాటిస్తూ ఒకరినొకరు గౌరవించుకుంటూ కలిసిమెలిసి ఉంటున్నారు. మన రాజ్యాంగము పూర్తిచేసుకుని ఇప్పటికే 75 పైగా సంవత్సరాలు అవుతుంది. మన భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగం, మన రాజ్యాంగాన్ని చేతితో రాశారు, మన రాజ్యాంగ రాసేటప్పుడు వివిధ దేశాల రాజ్యాంగాలన్నీ పరిశీలించి మన రాజ్యాంగాన్ని రాయడం జరిగింది, రాజ్యాంగం రాయడానికి ఒక ముసాయిదా కమిటీ ఏర్పడింది, దీనికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అధ్యక్షత వహించారు, రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది . మన దేశంలో ఎటువంటి వివక్షత లేకుండా అందరూ కలిసి ఉండడానికి ముఖ్య కారణం మన రాజ్యాంగమే అటువంటి రాజ్యాంగాన్ని మనం గౌరవించాలి మరియు అందులో ఉన్న నియమ నిబంధనలను పాటించాలి. మనకున్న హక్కులను ఉపయోగించుకుంటూ మనకున్న హద్దులను దాటకుండా ఉండాలి అని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ కేబీవి సుబ్బయ్య గారు మాట్లాడుతూ ఈరోజు రాజ్యాంగ దినోత్సవం, మన రాజ్యాంగం రాసి ఇప్పటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాం. మన రాజ్యాంగంలో ఉన్న అనేక విషయాలు మన హక్కులు, మనం ఎలా ఉండాలి, మన ప్రభుత్వ పరిపాలన ఎలా ఉండాలి అనే విషయాలను తెలియజేస్తుంది. మన రాజ్యాంగాన్ని ఒక ముసాయిదా కమిటీగా ఏర్పడి అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అధ్యక్షత వహించి ఏర్పాటు చేశారు, ఈ రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది, 1949 నవంబర్ 26వ తేదీకి ఈ రాజ్యాంగం రాయడం పూర్తి చేసుకున్నాము కాకపోతే 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది, మన రాజ్యాంగం పూర్తి చేసుకుని 75 సంవత్సరాలు కావడంతో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగ వజ్రోత్సవాలను జరపాలని తెలిపారు, మన రాజ్యాంగంలో ఇప్పటికీ 106 సవరణలు చేశారు, మన రాజ్యాంగంలో ఒక్కో ఆర్టికల్ ఒక్క నిబంధనను తెలియజేస్తుంది మన ప్రాథమిక హక్కులను, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటీ వాటిని తెలియజేస్తుంది, మన దేశం అన్ని దేశాల కంటే గొప్పగా ఉండడానికి కలిసిమెలిసి ఉండడానికి ఒక ముఖ్యమైన కారణం రాజ్యాంగమే అని తెలియజేశారు.

కళాశాల అధ్యాపకులు రత్న రామిరెడ్డి గారు మాట్లాడుతూ నవంబర్ 26 1949లో రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగింది, అయితే మనకి 1947లో స్వాతంత్రం వచ్చినప్పటికీ మనం ఇంకా బ్రిటిష్ వాళ్ళు పెట్టిన నియమాలను నిబంధనలను పాటించే వాళ్ళం, వారిని నియమ నిబంధనలో సరిగా ఉండేవి కాదు అది గుర్తించి మనమే రాజ్యాంగాన్ని రాసుకోవాలని నిర్ణయించుకున్నాం. మన భారత రాజ్యాంగం ఉన్న అన్ని న్యాయ చట్టాలకు ఒక తల్లి వంటిది, మన దేశం ఒక మంచి దారిలో వెళ్లాలంటే మన రాజ్యాంగంలోని చట్టాలను మనం పాటించాలి, ఆ రాజ్యాంగం కోసం స్వాతంత్రం కోసం ఎందరో పోరాడి వారి ప్రాణాలను అర్పించారు వాటిని మనం గుర్తుపెట్టుకుని మన దేశాన్ని గౌరవిస్తూ మనకున్న హక్కులను ఉపయోగించుకుంటూ ఉండాలి. మన సంస్కృతి సాంప్రదాయాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదు అని తెలిపారు.



కళాశాల ఉపాధ్యాయులు శ్రావణ కుమారి మాట్లాడుతూ బిర్శ ముండా అనే వ్యక్తి జ్ఞాపకార్థం మనం ఈ జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమాన్ని నిర్వహించాము. ఆయన గిరిజనుల హక్కుల కోసం మరియు ఆడవాళ్ళ కోసం పిల్లల కోసం ఎంతగానో పోరాడారు. గిరిజనులు అందరికంటే వెనుకబడి ఎటువంటి అవగాహన సమాజం మీద లేకుండా ఉండేవారు అటువంటి వారికి ఆయన ఎంతగానో పోరాడి వారికి ఒక అవగాహన కల్పించి వారిని ముందుకు తీసుకురావడానికి పాటుపడ్డారు ,వారి కార్యక్రమానికి సంబంధించి మన కళాశాలలో వివిధ రకాల కార్యక్రమాలను మనం ఏర్పాటు చేశాము మొక్కలు నాటించడం, గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడ పిల్లలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను మనం చేశాం అని తెలిపారు.

అలాగే రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి ప్రతి సంవత్సరం హెచ్ఐవి సోకిన బాధితుల పిల్లలకి ఎంతగానో సహాయపడటం, వారికి పోషణ అందించే పదార్థాలు అందజేయడం వంటివి చేశారు. దానికి సంబంధించి సుధారాణి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి ప్రతినెలా చైర్మన్ రామకృష్ణారెడ్డి ఈ బాధితులకు ఎంతగానో సహాయం అందజేస్తున్నారని ఈ బాధితుల పిల్లలకి ఆరోగ్యం మెరుగుపరచడానికి వారి జీవితాలను అందరిలా సాధారణంగా సాగిపోవాలని ఆయన ఎంతగానో మాకు సహాయాన్ని అందజేస్తున్నారు, వారికి ఆరోగ్యం పరంగానే కాకుండా విద్య పరంగా కూడా ఎటువంటి సహాయం కావాలన్నా అందజేస్తాను అని తెలిపారు, హెచ్ఐవి, ఎయిడ్స్ ఉన్నవారిని దగ్గరికి రానివ్వడానికి కూడా ఎవరూ ఇష్టపడరు, కానీ మన చైర్మన్ అటువంటి వివక్షత ఏమీ లేకుండా వారి జీవితం ఆనందంగా సాగడానికి తన సాయ శక్తుల కృషి చేస్తున్నారు. అలాగే హెచ్ఐవి ,ఎయిడ్స్ ఉన్న వారిని మీరు కూడా వివక్షతతో వారిని చిన్న చూపు చూడడం, వారిని దగ్గరకు రానివ్వకపోవడం వంటివి చేయకండి, నేను నా హృదయపూర్వక ధన్యవాదాలు ఈ సభ సమక్షంగా ప్రత్యేక మరియు హృదయపూర్వక ధన్యవాదాలు మన డాక్టర్ చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి కి తెలియజేస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమల నోడల్ ఆఫీసరు ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మన కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి వ్యక్తిత్వ వికాసం పోటీలు, చిత్ర లేఖనం, క్విజ్ పోటీలు, డిబేట్ కార్యక్రమాలు, మొక్కలు నాటడం క్రాఫ్ట్ కాంపిటీషన్స్ జరపడానికి అంగీకరించినందుకు కళాశాల యాజమాన్యానికి కృత్ఞతలు తెలుపుతూ అందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయాలని చైర్మెన్ , ముఖ్య అతిథిను కోరగా సభా అతిథుల చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది.అలాగే హెచ్ఐవి మరియు ఎయిడ్స్ బాధితులు అయినా చిన్నారులకు పౌష్టిక ఆహారం(న్యూట్రిషన్ ఫుడ్) అందజేశారు మరియు ముఖ్యఅతిథి గా విచ్చేసిన నంద్యాల డి ఎస్పీ పి. శ్రీనివాస రెడ్డి ని కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి మరియు ప్రగతి రెడ్డి , సుబ్బయ్య మరియు అధ్యాపకులు అందరూ కలిసి సన్మానించారు. జాతీయ గేయ ఆలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది.

## ప్రపంచ" అత్యున్నత న్యాయవాది "భారత రాజ్యాంగ నిర్మాత "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" కు ఘన నివాళులు... మాల మహానాడు



**ఆత్మకూరు నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** 75 వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మాల మహానాడు నాయకులు రాష్ట్ర నాయకులు శీలం శేషు, డివిజన్ నాయకులు, మల్లయ్యల, ,ఆధ్వర్యంలో మంగళవారం నాడు పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే "అత్యున్నత న్యాయస్థానం భారత రాజ్యాంగమని" ఆ రాజ్యాంగం రచించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కె చెందుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన రెండు సంవత్సరాల, 11 నెలల ,18 రోజులు, రాజ్యాంగని రచించడం జరిగిందని తెలిపారు. ఈ రాజ్యాంగానికి 1949 నవంబర్ 26 వ తారీఖున చట్టబద్ధత కల్పించడం జరిగిందన్నారు. 1950 జనవరి 26వ తారీఖున రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొని రావడం జరిగిందని , ఆరోజు నుండి మన దేశానికి సంపూర్ణ స్వాతంత్రం వచ్చిందని, ఈ రాజ్యాంగాన్ని మనం నిర్మించుకోవడం ద్వారా రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించినటువంటి కొన్ని హక్కులను, భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆ హక్కులను అనుభవిస్తూ ధైర్యంగా ముందుకు కొనసాగడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి సముద్రం క్రిస్టఫర్, నాయకులు భాస్కర్, శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజా రత్నం, దేవిడ్, శ్యామ్, అల్తాఫ్ ,గిరి, రైతు సంఘం నాయకులు తపాల ఆషారాఫ్ ,దాసు, పుల్లన్న, జార్జి, సురేష్ ,మొదలగు వారు పాల్గొన్నారు.

## బేతంచర్ల , గోర్ల గుట్ట గ్రామాలలో పొలం పిలుస్తోంది. అగ్రికల్చర్ అధికారి ఏవో

**బేతంచెర్ల : నవంబర్ ,26 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మరియు గొర్లగుట్ట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం మండల అగ్రికల్చర్ అధికారి ఏవో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అగ్రికల్చర్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ... రబీలో రైతులు ఎవరైనా శనగ , మినుము , వేరుశనగ , జొన్న , వరి , మరియు ఉల్లి , పంటలు వేసినట్లయితే రైతులు మీ సేవ కేంద్రాలలో పంట బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వేసిన పంటలకు భీమ రుసుము సశనగ కు ఎకరాకు రూ.84 , వరి కి రూ. 126 , జొన్నకు రూ.64 , ఉల్లికి ఎకరాకు రూ.90 , పంట బీమా కు రైతులు చెల్లించాలని మండల అగ్రికల్చర్ అధికారి జి కిరణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మధు , ప్రజ్ఞ , అగ్రికల్చర్ అసిస్టెంట్ సద్దాం హుస్సేన్ , రైతులు , తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్** .మాదకద్రవ్యాల నియంత్రణకు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మాదకద్రవ్యాల నియంత్రణ కు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీ ల యాజమాన్యాలు విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలు,ప్రమాదాల గురించి విపులంగా వివరించి, వాటికి సంబంధించిన వీడియోలు ప్రదర్శించి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఇఓ, ఆర్ఐఓ , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, యూనివర్సిటీ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు... వారి దృష్టికి వచ్చిన విషయాలను ఎస్పీకి తెలియజేయాలన్నారు.. ఈ సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ అధికారి మాట్లాడుతూ దాదాపు 2500 మంది విద్యార్థులకు ఆగస్టు 15న మాదక ద్రవ్యాల వినియోగం చేయకుండా ఉండే విధంగా ప్రతిజ్ఞ చేయించామని, ఈ మధ్య జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సుమన్ చే కూడా మాదకద్రవ్యాల వినియోగం జరగకుండా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు..

జిల్లాలో మిరప తదితర పంటల మధ్యలో గంజాయి సాగుకు అవకాశం ఉంటుందని, వ్యవసాయ శాఖ అధికారులు పర్యటనలకు వెళ్ళినప్పుడు తనిఖీ చేయాలని, గంజాయి సాగు గుర్తించినట్లయితే వెంటనే విషయాన్ని జిల్లా ఎస్పీకి తెలియజేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా కొండ ప్రాంతాలలో, అడవుల్లో మాదకద్రవ్యాల సాగు మరియు నాటు సారా తయారీ చేసే అవకాశం ఉన్నందున ఎక్సైజ్ శాఖ వారి సహాయంతో వాటిని రూపుమాపాలని డిఎఫ్ఓ ను ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఏ విధమైన చర్యలు తీసుకుంటారో, అదేవిధంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చే సారాను ఆపే విధంగా నిరంతరం చర్యలు తీసుకుని,అక్రమ రవాణా అరికట్టాలని ఆదేశించారు. తండాలపై పటిష్టమైన నిఘా ఉంచాలని, బెల్ట్ షాపులను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.టడిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ , ఆర్ టీ సి అధికారులు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తూ అక్రమ రవాణాను అరికట్టాలని కలెక్టర్ ఆదేశించారు .

జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా మాదక ద్రవ్యాలను పూర్తి స్థాయిలో నివారించడానికి యాంటీ నార్కోటిక్స్ ఫార్మేషన్ బిల్ ను కూడా అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించడం జరిగిందని, ఒక టోల్ ఫ్రీ నెంబర్ 1972 కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు.. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించిన తర్వాత టోల్ ఫ్రీ నెంబరు కు ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు గంజాయి మొక్కలను అంతర పంటలుగా వెయ్యకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిన్నటి రోజున కౌతళం మండలం, రౌదూరు గ్రామంలో 182 గంజాయి మొక్కలను అంతర పంటగా వేసిన ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. రైల్వే, ఆర్టీసీ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామన్నారు..ఇప్పటి వరకు 30 ప్రభుత్వ, 44 ప్రైవేటు కళాశాలలో అవగాహన కల్పించడంతో పాటు హోర్డింగ్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఆర్టీసీ బస్సులపై కూడా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా స్టిక్కర్స్ వేసేందుకు అనుమతి ఇస్తే, తగిన చర్యలు తీసుకుంటామన్నారు.... శైవ క్షేత్రాలకు దూర ప్రాంతాల నుండి సాధువులు వస్తుంటారని, వారి నుండి స్థానికుకు గంజాయి మొక్కల విత్తనాలు తీసుకొని పెంచుకునే అవకాశం ఉంటుందని, అలాంటి వారిపై కూడా దృష్టి



సారిస్తున్నామన్నారు.. పాఠశాలల్లో కూడా ప్రార్థన అయిన తరువాత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పిల్లలతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. గ్రామాల్లో కూడా గ్రామ సభలు జరిగినప్పుడు ఎన్డిపిఎస్ చట్టంపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్, రవాణా, కార్మిక, వ్యవసాయ, అధికారులు కూడా మాదక ద్రవ్యాల నివారణకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందజేయాలని ఎస్పీ కోరారు .

అంతకుముందు జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో మత్తు పదార్థాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై వివరించారు.

సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిటిసి శాంతకుమారి, కార్మిక శాఖ అధికారి సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల, ఆర్ఐఓ గురువయ్య శెట్టి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, సాంఘిక సంక్షేమ శాఖ జేడి రంగలక్ష్మి దేవి, ఔషద నియంత్రణ ఎడి రమాదేవి, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎక్సైజ్ సూపరంటెండెంట్ సుధీర్ కుమార్, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ, జిజిహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### విద్యార్థులు న్యాయ శాస్త్రము సాంఘిక శాస్త్రం గురించి తెలుసుకోవాలి ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** భారత రాజ్యాంగ సాంఘిక శాస్త్ర దినోత్సవ వేడుకలు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి మంగళవారం జరిగిన కార్యక్రమానికి పాఠశాలప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విశ్రాంతి జడ్జి శివప్రసాద్ పాల్గొన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హాజరై వివిధ రకాల మోడల్స్ ను ప్రదర్శించారు ఆళ్లగడ్డ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అనేక రకాల అటువంటి మోడల్స్ను వర్కింగ్ మోడల్ను చార్టులను ఘనంగా ప్రదర్శించారు .ఈ సందర్భంగా విశ్రాంత జడ్జి శివ ప్రసాద్ విద్యార్థుల ప్రతిభలను ప్రశంసించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిజాయితీని నైతిక విలువలను పెంపొందించుకోవాలని రాజ్యాంగం శరీరంలో ఒక గుండె లాంటిదని తెలిపారు ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య మాట్లాడుతూ సాంఘిక శాస్త్రం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని తెలిపారు ఆళ్లగడ్డ మండల సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు సి.కే వెంకటరాముడు కార్యదర్శి రమాబాయి గౌరవాధ్యక్షుడు ప్రసాద్ ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి ,నాగరాజు, మాలతి హాజరై వారు మాట్లాడుతూ న్యాయ శాస్త్రం సాంఘిక శాస్త్రం గణిత శాస్త్రం సైన్స్ అన్ని శాస్త్రాలతో అనుసంధానించబడింది తప్పనిసరిగా వాటిని గురించి తెలుసుకోవాలన్నారు. వాటి పైన అవగాహన పెంపొందించుకోవడం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శేషారెడ్డి వెంకటస్వామి నారాయణరెడ్డి కాజా హుస్సేన్ మాధవి భాను విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన 68 వ రాష్ట్ర స్థాయి యస్.జి.యఫ్ అండర్ -19 ఫెన్సింగ్ బాల బాలికల క్రీడలు



### అరుదైన ఫెన్సింగ్ క్రీడలో క్రీడాకారులు రాణించాలి : రామక్రిష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి

**నంద్యాల ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్**

పాఠశాల విద్యా శాఖ కమిషనర్ గారి ఉత్తర్వులు మేరకు రాష్ట్ర ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ భాను మూర్తి రాజు సూచనలతో 68 వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బాల బాలికల ఫెన్సింగ్ క్రీడలు నంద్యాల పట్టణంలో ని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం లో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా అండర్ -19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి హర్ష వర్ధన్ గారు సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమము నంద్యాల జిల్లా అండర్ 14/17 పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నంద్యాల మండల విద్యాశాఖ అధికారి -1 బ్రహ్మం నాయక్, రాష్ట్ర అండర్- 19 ఫెన్సింగ్ పరిశీలకులు భవాని హాజరయ్యారు. 11 జిల్లాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 50 మంది క్రీడాధికారులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలని కోరారు.మండల విద్యా శాఖ శాఖ అధికారి బ్రహ్మం నాయక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం లో ఏ క్రీడలు జరిగిన విజయవంతంగా నిర్వహిస్తారని మూడు రోజులపాటు క్రీడాకారులు చక్కని క్రమశిక్షణ పాటించాలని, కోచులు వ్యాయామ ఉపాధ్యాయులు సమిష్టిగా రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రామకృష్ణారెడ్డి , బ్రహ్మం నాయక్ , హర్షవర్ధన్ లను వ్యాయామ ఉపాధ్యాయులు మరియు డి.యస్.ఏ సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం




అండర్-19 బాలుర ఇప్పి విభాగంలో స్వర్ణ పతకం సాధించిన కర్నూలు జిల్లా జట్టుకు,అండర్ -19 శాబర్ బాలికల విభాగంలో స్వర్ణ పతకం సాధించిన చిత్తూరు జిల్లా జట్టుకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా మెడల్స్ బహూకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.పీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ రెడ్డి ,నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, నాగరాజు , టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఫెన్సింగ్ కోచ్ లు మహేష్,లక్ష్మణ్ వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవ, క్రిష్ణయ్య , భరత్,రాజేష్,ఓబులేసు, భుజంగ రావు,సుంకన్న,రాజశేఖర్,సురేష్ నాయుడు,సాల్మన్, దాసు, చంద్రావతి,కవిత,భారతి, రాణి , రేణుక,శివమ్మ, శశి కళ,మరియు వివిధ జిల్లాల కోచులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.




**వెలుగోడు నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, 75వ రాజ్యాంగ దినోత్సవం వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులచే ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మొయినుద్దీన్ ,రవిశంకర్ శర్మ లు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ మన రాజ్యాంగ నిర్మాణం కోసం ప్రపంచ దేశాలలోని రాజ్యాంగ లను అవగాహన చేసుకుని ప్రపంచంలోనే గుర్తింపు వచ్చేలా మన రాజ్యాంగాన్ని రచించారన్నారు.ఆ రాజ్యాంగం తోనే నేడు మన భారత దేశంలో అన్ని రకాల ఎన్నికలు, న్యాయస్థానాలు, ఉద్యోగాల భర్తీ, విద్యా, వైద్యం ,వ్యాపారం తదితర అంశాలను సాఫీగా సాగుతున్నాయి అన్నారు.మన రాజ్యాంగాన్ని ప్రామాణికంగా ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరించాయి అని అన్నారు.ఆ మహా మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ప్రతి ఒక్కరు గుర్తించవలసిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అహ్మద్ హుస్సేన్, పాపన్న, ఎం ఎం డి పై జుల్లా తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో ఏకాదశి వేడుకలు



**మంత్రాలయం,న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఏకాదశి సందర్భంగా నిత్య పూజలకు, అన్న దాన ప్రసాదాలకు విరామం పలికారు.పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో మంగళవారం ఏకాదశి కావడంతో భక్తులు నిజ మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఏకాదశి సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి ప్రత్యేక పూజలు, పుష్పాలు స్వర్ణ కవచాల అలంకరణ నిలుపు వేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ఆదిపరాశక్తి మంచాలమ్మను దర్శించుకుని, స్వామి నిజ మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. నేడు (బుధవారం) ద్వాదశి సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి స్వర్ణ కవచాలు, పుష్పాలతో అలంకరిస్తారు. ద్వాదశి సందర్భంగా భక్తులకు అన్నదాన తీర్థ ప్రసాదాలను అందజేస్తారు. వివిధ రథోత్సవాలపై శ్రీ ప్రహ్లాద రాయలను ఊరేగిస్తారు.

# జాబుకు ఎంపికైన యువతకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### ఆళ్లగడ్డలో జాబు మేళ 8 కంపెనీలకు 66 మంది ఎంపిక

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్**

ఆళ్లగడ్డ పట్టణంలో ఎక్కడా కూడా నిరుద్యోగ యువతి యువకులు ఉండకూడదనే ఉద్దేశంతో ఐటీ మరియు స్కిల్ డెవలప్మెంట్ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి రాష్ట్రంలో ఉన్న అన్ని కంపెనీలతో సంప్రదించి జాబ్ మేళా నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు .మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో జాబ్ మేళా ఏర్పాటు చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు జాబ్ మేళాని నిర్వహించారు. జాబ్ మేళాకి మొత్తం 8 కంపెనీలు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా కి 168 మంది నిరుద్యోగులు హాజరు కాగా 66 మంది ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన నిరుద్యోగ యువతీ యువకులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. అనంత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి , జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి శ్రీకాంత్ రెడ్డి ఏపీ ఎస్ ఎస్ డి సి ఎంప్లాయ్మెంట్ ఎస్ ఈ ఈ డి ఏ పి ఉద్యోగులు మరియు కంపెనీ హెచ్ ఆర్ ఎస్ పాల్గొన్నారు.జాబ్ కు సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందనలు తెలిపారు అలాగే ఉద్యోగానికి ఎంపిక వారందరూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలిపారు.




# బాదిత కుటుంబానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్. దారా సుదీర్ పరామర్శ

**జూపాడుబంగ్లా నవంబర్ 26పల్లె వెలుగు న్యూస్**

మండల పరిధిలోని

పి లింగాపురం గ్రామానికి చెందిన కాసపోగు నరేష్ (30) ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్ మెన్ గా పనిచేస్తూ గతనెలలో రోడ్డుప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని కాసపోగు నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త %ణతీ%.దారా సుదీర్ ఈ సందర్భంగా %ణతీ% సుధీర్ మాట్లాడుతూ చిన్న వయసులో నరేష్ చనిపోవడం బాధాకరమని , వైస్సార్సీపీ పార్టీ అన్నా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి నరేష్ అభిమానమని గ్రామంలో ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనేవాడు అని గుర్తు చేసుకొన్నాడు అలాగే భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్న నరేష్ భార్యకు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆ పిల్లల చదువు బాధ్యత తాను తీసుకుంటానని మాటిచ్చారు.ఈ కార్యక్రమంలో



సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున రెడ్డి, %ఓజ్౯౩% పోచ జగదీశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోసిక తిరుమలేస్వర రెడ్డి,మండల కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి, నాగసేన రెడ్డి కోసిక తరుణకుమార్ రెడ్డి, పి. లింగాపురం నాయకులు రామలింగ రెడ్డి, చిన్న సత్యనారాయణ రెడ్డి, మహేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యువనాయకుడు కేశవరెడ్డిహర్షవర్ధన్ రెడ్డి, నారాయణ యాదవ్, పబ్బతి వెంకటేశ్వర్లు, గుండెపోగు వెంకట స్వామి, చిన్నతిరుపాలు , బుజ్జి, ఓబులేష్ పాల్గొన్నారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

**ప్యాపిలి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్**

75 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహ కమిటీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దిలేటి, రంగన్న ,వెంకట్రాముడు, బాల రంగన్న, పోతుదొడ్డి బాల రంగన్న, సురేష్ లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ ,ప్రజాస్వామ్య దేశాలకి దిక్సూచి అనడంలో సందేహం లేదని , భారతదేశంలో ఎన్నో కులాలు, మతాలు , జాతులు కలిసి మనుగడ సాధిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమేనని అన్నారు. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ ప్రాతః స్మరణీయుడని పేర్కొన్నారు.



# సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే పంటల్లో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చు.

### మండల వ్యవసాయ అధికారి విజయ్ జ్యోత్ కుమార్.

**నందికొట్కూరు /పగిడ్యాల నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్**

పగిడ్యాల మండల పరిధిలోని పాతకోట యం గణపురం గ్రామపంచాయతీ నందు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కంది పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై వ్యవసాయ సహాయక సంచాలకులు శేఖర్ రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా కంది పంటలు ట్రికోడెర్మా విరివి కేజీ విత్తనాన్ని 10 గ్రాముల తో కలిపి విత్తనం శుద్ధి చేసుకోవాలన్నారు. విత్తన శుద్ధి చేయడం వలన విత్తనం నుండి వచ్చే తెగుళ్ల బారి నుండి పంటను సంరక్షించుకోవచ్చు అన్నారు. కంది పంట నందు అధికంగా వచ్చే మరొక మచ్చల పురుగు నివారణకు ముందుగా వేప గిం జల కసాయి తో పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా పంటలు సాగు చేసే రైతన్నలు రవి సీజన్ నందు సాగు చేసిన వరి ఎకరానికి 126 రూపాయలు, మినుము 48 రూపాయలు, శనగ 94 రూపాయల తో పంటలకు పంట బీమా నమోదు డిసెంబర్ 15వ తేదీ లోపల చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ సాయికుమార్, వి వి ఏ నబి రసూల్, న్న.



## మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య



కొత్తపల్లి: నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి మండలం అభివృద్దే దేయంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంగమేశ్వరం, నుంచి సిద్దేశ్వరం వరకు నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి మండలం అభివృద్ధిలో వెనుకబడిన మండలం గా ఉన్న పేరుని మార్చి అభివృద్ధి మండలముగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృషి చేయాలని అన్నారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి జరగలేదన్నారు నందికొట్కూరు నియోజకవర్గంలో 2014 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. . ఇప్పటికే కొత్తపల్లి మండలంలో కోట్లాది రూపాయలు మంజూరు చేసి అన్ని గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణం వేగవంతంగా పనులు జరుగుతున్నాయి అన్నారు. మండలంలోని సిద్దేశ్వరం జానాల గూడెం బలపాలతిప్ప గ్రామాలు నేటికీ కరెంటు వెలుతురు లేక అంధకారంలోనే మగ్గిపోతున్న వారి బ్రతుకుల్లో వెలుగు నింపడం జరుగుతుంది అన్నారు. ఆ గ్రామాల ప్రజల కోసం విద్యుత్తును సంగమేశ్వరం నుంచి సిద్దేశ్వరం వరకు 7 కిలోమీటర్లు మేర 287 విద్యుత్ స్తంభాలు 4 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయడం జరిగిందన్నారు కేంద్ర రాష్ట్ర సమన్వయంతో 96 లక్షల రూపాయలతో నిధులు మంజురు చేయడం జరిగిందన్నారు ఆలాగే శివపురం సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ సుధాకర్ కుమార్ ఈ ఈ జయశంకర్ డిఈ రామ సుబ్రహ్మణ్యం ఏఈ అబ్దుల్ హబీద్ తహసిల్దార్ ఉమారాణి ఎంపీడీవో మేరీ జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ నారపు రెడ్డి మాజీ కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి మాజీ



## ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### కామిత ఫలాలనిచ్చే మాసం కార్తీకమాసం




ప్యాపిలి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ ఇహపర సౌఖ్యాలు ప్రసాదించి, చతుర్విధ పురుషార్థాల సాధనకు, ఉపాసనకు అనుకూల మైన మాసం కార్తీక మాసం అని, ప్రముఖ ధార్మిక ప్రవచకులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల భాగంగా మొదటి రోజు కార్తీక మాస విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమానికి ముందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మన ఆచారాలన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు కంచి నరేశ్ కుమార్, యం. రామాంజనేయులు, రంగనాథ్, కె. లక్ష్మీ రంగయ్య శెట్టి, అంకాల పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున్న భక్తులు పాల్గొన్నారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి :


### ఎస్సై :నాగార్జున

ప్యాపిలి నవంబర్ 26పల్లె వెలుగు న్యూస్ విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని అలాగే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై నాగార్జున అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్యాపిలి మండలం లోని జలదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలికల హక్కులు, చట్టాలపై ఎస్సై మహిళా పోలీస్ శక్తి బృందంతో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. ఏదైనా సమస్య వచ్చినప్పుడు విద్యార్థులు భయపడకుండా ప్రశ్నించడం నేర్చుకోవాలి అన్నారు. బాలికల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళా భద్రత, బాల్య వివాహాలపై, పోస్కో చట్టం పై,సైబర్ నేరాలు, రోడ్డు భద్రత వంటి వాటిపై అవగాహన కలిగించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. మొబైల్ ఫోన్ కు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం.

నందికొట్కూరు నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస దేశంలోనే పౌరులందరికీ కుల మత ప్రాంత పేద ధనిక బేధాలు లేకుండా సమాన న్యాయం కల్పించే హక్కును ప్రసాదించిన రాజ్యాంగం ఆమోదించిన రోజే భారత రాజ్యాంగ దినోత్సవం అని వైసిపి నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార అన్నారు. మంగళవారం పట్టణంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వైసీపీ రాష్ట్ర నాయకులు మాజీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు నియోజవర్గ వైసీపీ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం అభివృద్ధి ఏ మాత్రం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. అక్రమ అరెస్టులతో సామాన్య కార్యకర్తలను ఇబ్బందులు గురి చేయడం సరికాదని, ప్రజా తీర్పును గౌరవించి సంక్షేమ అభివృద్ధి పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్, మాజీ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ జబ్బర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుజ్జుల రమేష్ నాయుడు, జడ్పిటిసిలు జగదీశ్వర్ రెడ్డి,బన్నూరు సింగిల్ విండో చైర్మన్ వైవి రమణ, కౌన్సిలర్స్ షేక్ నాయబ్, అల్లూరి



కృష్ణ , వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, ఉపాధ్యక్షులు చింత విజ్జి, ఉపేందర్ రెడ్డి, వైసీపీ నాయకులు నంది కాలేజ్ ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, అబూబుక్కర్,తులసి రెడ్డి, పాలూరి వెంకటేశ్వర్లు మరియు వివిధ గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటలను బీమా చేయించుకోవాలి: ఏవో

జూపాడుబంగ్లా నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ రైతులు సాగు చేసిన పంటలకు తప్పకుండా బీమా చేయించుకోవాలని, దీనివలన ప్రకృతి విపత్తులో పరిహారం పొందవచ్చు అని మండల వ్యవసాయ బి.కృష్ణారెడ్డి కోరారు.మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం జరిగింది.పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు.తదుపరి రైతు సేవా కేంద్రం లో రైతులను సమావేశపరచి రైతులకు ఆయా పథకాల గురించి వివరించారు.ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని ఆంధ్రప్రదేశ్ మరియు భారత ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయి. భీమా చేసుకోవడం వల్ల తుపానులు,అకాల వర్షాలు మరియు కరువు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి తగ్గిపోయిన,నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అంధించాలంటే రైతులు రబీ సీజన్ లో వేసిన మినుము,శనగ,జొన్న, వేరుశనగ, ఉల్లి మరియు వరి పంటలకు భీమా ప్రతి రైతు మీ సేవా కేంద్రాల్లో గానీ,%జూజ ఎవత్‌తీవ% లో గానీ లేదా సచివాలయం లోని డిజిటల్ అసిస్టెంట్ వద్దకి వెళ్లి నిర్ణీత సమయం లో ప్రిమియం చెల్లించి భీమా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కృష్ణా రెడ్డి రైతులకు తెలియజేశారు.



తుఫాను హెచ్చరిక : రాబోయే రెండు రోజుల్లో ఈదురు గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

కోతకి సిద్ధంగా వున్న వరి పంటని వర్షానికి ముందు కోయారదు.

కోత కోసి పొలం లో ఉన్న పంట తడిసినపుడు మొలకేత్తకుండా వుండానికి 5% ఉప్పు ద్రావణాన్ని వాటిపై పడే విధంగా స్ప్రే చెయ్యాలి.పొలంలో నీరు నిల్చినపుడు మురుగు కాల్వల ద్వారా నీటిని బయటకు పంపియ్యాలి. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించాలి

కొత్తపల్లి: గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవించాలని ఎస్ఐ ఎం.కేశవ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఎల్లప్పుడు ప్రశాంతంగా ఉంటాయని అటువంటి గ్రామాల్లో ఎటువంటి గొడవలు, అల్లర్లు, ఘర్షణలకు చోటులేకుండా ప్రజలు జీవనం సాగించాలన్నారు. మహిళలు చిన్నపిల్లల పట్ల జరిగే అఘాయిత్యాలను నిందించడానికి మరియు గ్రామాలలో ప్రధాన కూడలీలలో, దేవాలయాలు, పాఠశాలలు, చర్చీలు, మస్జీదులు వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు అదేవిధంగా మోసపూరిత ఓటీపీల, లోన్ ఆప్స్ పై ప్రజలు అప్రమత్తంగా వ్యవరించాలన్నారు. అదేవిధంగా దుండగులు,



నేరస్తులపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## గోవింద పల్లెలో వరి పంట కోత ప్రయోగం.ఏవో సుధాకర్.

సిరివెళ్ల,నవంబర్26, పల్లె వెలుగు న్యూస్ మండల పరిధిలోని గోవింద పల్లెలో ఈనెల 26వ తేదీన మండల వ్యవసాయాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ ఎన్ ప్రసాద్ రెడ్డి ,డివై స్ఓ పర్యవేక్షణలో నిర్వహించారు.దిగుబడి 5%ఇ%5 కొలతలతో 19.880 కేజీల వడ్లు రావడం జరిగింది అని,పచ్చి గడ్డి బరువు :52.150 గ్రామస్ వచ్చిందని అన్నారు.

ఈ ప్రయోగామునకు ఏ ఎస్ ఓ, ఏ ఈ ఓ, వి ఏ ఏ ఇన్సూరెన్స్ ,వీఆర్వోలు నరసింహులు శ్రీరాములు, గ్రామ రైతులు, తదితరులు హాజరయ్యారు.








## న్యాయం జరిగేంతవరకు బాధితులకు తోడుంటాం..

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ నాయకుడు బరిగుడ్ల హుస్సేన్ భాష



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ రాఘవేంద్ర పాఠశాలలో జరిగిన సంఘటనలోని చిన్నారి బాధితులకు న్యాయం జరిగేంతవరకు తాము తోడుంటామని కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఇన్చార్జి బరి గోడ్ల హుస్సేన్ భాష, మైనార్టీ నాయకుడు శంషులు హక్అన్నారు. మంగళవారం చాగలమర్రి చిన్న వంగలి గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. అనంతరం పాఠశాలలో జరిగిన సంఘటనలో ఎందుకు నిర్లక్ష్యం వహించారని రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ ను ప్రశ్నించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు పూర్వపరాలు అడిగి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులు రాజీకి సిద్ధమవుతున్నారని పుకార్లు సృష్టించడం పాఠశాల యాజమాన్యానికి తగదు అన్నారు. ధర్నాలు నిరసనలు పాఠశాల ప్రాంగణంలో చేస్తే బాధితులపై కేసు పెడతామని బెదిరించడం పాఠశాల సిబ్బందికి తగదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి జిల్లా పోలీసుల ఉన్నతాధికారులకు తెలియజేసా మన్నారు. ఈ కార్యక్రమంలో చాలుమరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ బాషా, సిరివెళ్ల మండల నాయకులు సలీం చాగలమర్రి మండల నాయకులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగం గొప్ప రాజ్యాంగం

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ ప్రపంచ దేశాలలోనే అత్యంత ఘనమైన రాజ్యాంగం భారత రాజ్యాంగమేనని ఆళ్లగడ్డ మాల మహానాడు నాయకులు దశమి ప్రసాద్ ,మునయ్య, సాత్రి రాజు, జానీ ,,డాక్టర్ వెస్లీ కోకిల ప్రసాద్ ,శీను ,జయరాం చిన్న ,రంగమ్మ తెలిపారు. .75వ భారత రాజ్యాంగం ఆమోదించిన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటూ టపాసులు కాలుస్తూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతాలు, కులాలు, జాతులు మధ్య తేడా లేకుండా మనం ముందుకు సాగుతున్నామంటే దానికి కారణం మన భారతదేశ రాజ్యాంగమే అన్నారుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరంబియు భారత రాజ్యాంగం అమలైన రోజున ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల గరుడ బొమ్మ పార్క్ ఆవరణలోనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం బాధాకరమని భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లు అయిందని వెంటనే ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు నాయకులు కోరారు.

## కిసాన్ సభ రైతుల ఉత్పత్తుల మార్కెట్ ధరలకు ఎంతోమేలు

కొత్తపల్లి: నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ కిసాన్ సభద్వారా రైతుల ఉత్పత్తులకు మార్కెట్లో ధరలకు ఎంతోమేలు చేకూరు తుందని కిసాన్ సభ మండల పీఆర్ఓ రామాంజనేయులు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మహేష్తో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిసాన్ సభద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకోవ చ్చునన్నారు. తమ పంటలను అమ్ముకో నేందుకు మార్కెట్ ద్వారా ఉచితంగా ధరల సమాచారాన్ని పొందవచ్చునన్నారు. రైతుపండించిన పంట వృధాకాకుండా నేరుగాతంలించేం దుకు ఈ యాప్ ఎంతో దోహదపడు తుందన్నారు. పంట నష్టం తగ్గించడం ద్వారా రైతులు తమ ఆదాయాన్నిపెంచుకోవాడానికిఉపయోగప డుతుందన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు పండించిన పంటలను ఆన్లైన్లో అమ్ముకో వచ్చునన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు మంచి ధరలకు అమ్ముకో వాడానికి, ఎక్కడ ఏమందులు లి ఉన్నాయో తెలుసుకోవాడానికి ఈ యాప్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

## అక్రమ మద్యం లభ్యం



పల్లె వెలుగు న్యూస్ , నవంబర్ :26 నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైంజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు డోన్ ఎక్సైంజ్ సీఐ వరలక్ష్మి, ఎస్సై దౌలత్ ఖాన్ లు వారి సిబ్బందితో కలిసి అలేబాద్ తాండా, ఎర్రగుంట్ల, దేవరబండ గ్రామలలో విస్తృత దాడులు నిర్వహించి ముద్దాయిలు నక్క సుంకన్న ఈడిగ రాముడు లను అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుంచి 10 లీటర్ల నాటు సారాయి, 14 మద్యం బాటిళ్లను సీజ్ చేసి 3 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అక్రమ మద్యం లభ్యం

## భారత రాజ్యాంగం వల్లే బలహీన వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం.



నందికొట్కూర్ నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ భారత రాజ్యాంగం వల్లే దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ అన్ని వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం హక్కుల కల్పన ద్వారా నే సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని, అది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్లే సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులు జాన్ మాదిగ అన్నారు. మంగళవారం 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దేవన్న, కాటెపోగు నాగ సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నవంబర్ :26

డోన్ పట్టణంలోని రాజ్యాంగం రచించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకిర్,ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి,జడ్పిటిసి రాజకుమార్, నాగేంద్ర, నంద్యాల జిల్లా బీసీ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, సింగిల్ విన్డో మాజీ చైర్మన్ సోమేశ్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు రాజ వర్ధన్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

